సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శనివారం 23
మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# పడగ విప్పిన బెట్టింగ్ భూతం...





◆ ఐ. పి. ఎల్. ప్రారంభం ◆ సిద్ధమవుతున్న యువత
◆ ఆందోళనలో తల్లిదండ్రులు ◆ ఎన్నికల పనిలో పోలీసులు

**నెల్లూరు, ప్రతినిధి,మూరంరెడ్డి. సుబ్బారెడ్డి(మేజర్ న్యూస్)** క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం అయితే చాలు అక్కడ పండగవిప్పినబెట్టింగ్ భూతం సాధారణమై పోయింది. రాష్టంలోనే నెల్లూరు జిల్లాలో భారీగా బెట్టింగ్‌లు జరుగుతా యనే చెడ్డ పేరు ఎప్పుడో మూటకట్టుకొంది. గతంలో ఈ క్రికెట్ బెట్టింగ్ భూతం కు జిల్లా వ్యాప్తంగా యువకులు ఆత్మహత్యలతో తమ జీవితాలను అర్థాంత రంగా ముగించుకొన్న సంఘటన లు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం శుక్రవారం నుంచి ఐ.పి.ఎల్. క్రికెట్ ప్రారంభం కావడంతో మరోసారి క్రికెట్ బెట్టింగ్ భూతం నిద్రలేచింది. నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో, బుచ్చిరెడ్డిపాళెం, కావలి, ఆత్మకూరు, వింజమూరు, లాంటి పట్టణాలలో ఈ క్రికెట్ బెట్టింగ్ లకు అడ్డు ఆపు లేకుండా పోయింది.

గతంలో ఎంతో మంది యువకులు బెట్టింగ్‌లలో లక్షలాది రూపాయలు పోగొట్టు కొని అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రస్తుతం ఈ క్రికెట్ బెట్టింగ్ భూతం వివిధ రకాలలో యువతకు చేరువ అవుతుంది.

**ప్రత్యేక్ష బెట్టింగ్...** ప్రత్యేక్ష బెట్టింగ్ పేరుతో పట్టణములోని కొన్ని లాడ్జిలలో యువత ను ఆకర్శించి బెట్టింగ్‌లు వేస్తున్నాయి. ఇక్కడ పెద్ద ఎల్.ఈడి.టి.వి.లు ఏర్పాటు చేసి బంతికి, బంతికి బెట్టింగ్‌లు పెట్టుకొనేలా వీలు కల్పిస్తారు. ఇక్కడ మద్యం సరఫరా కూడా ఉండడం తో మద్యం మత్తులో యువకులు బెట్టింగ్ లలో పాల్గొని జేబులకు చిల్లులు పెట్టుకోవడంతో పాటు లక్షలాది రూపాయలు అప్పులు చేస్తూ తమ జీవితాలను పాడుచేసుకొంటున్నారు.

**ఆన్ లైన్‌లో...** నెల్లూరు కేంద్రంగా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ జోరుగా జరుగుతుంది. దీనిలో పాల్గొనే బెట్టింగ్ రాయుళ్ళు ముందుగా నిర్వహనుల అకౌంట్ లలో డబ్బు లు చెల్లించాల్సివుంది. అక్కడ నుంచి ఏ టీమ్ గెలుస్తుంది, ఎంత పందెం అని నిర్ణయించుకొని నిర్వాహకులు పంపిన యాప్ లో నమోదు చేసుకోవాలి. పందేం గెలిస్తే వారి అకౌంట్ లలో నిర్వాహకులు ఆ మొత్తం వేస్తారు. ఒకవేళ నిర్వాహకులు గెలిస్తే ఉన్న అకౌంట్‌కు డబ్బులు జమ చేయకుండా ఉన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతో పాటు ఒక ఓవర్‌లో ఎన్ని పరుగులు చేస్తారు, ఎన్ని సిక్స్‌లు కొడతారు, ఎన్ని వికెట్ లు పడుతాయానే వాటి మీద కూడా బెట్టింగ్ లు జరుగుతుండటం విశేషం.

**నేతల హస్తం...** నెల్లూరు జిల్లాలో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్ లలో రాజకీయ నేతల హస్తం ఉన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. పోలీసులు ఎన్నోసార్లు బెట్టింగ్ స్థావరాలపై దాడులు చేసి పట్టుకొన్న రాజకీయ నాయకుల రంగప్రవేశంతో కేసులు మాఫి చేయించిన సంఘటనలు కూడా లేకపోలేదు. కొందరునేతలే నేరుగాబెట్టింగ్ స్థావరాలునడుపుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

**ఆందోళనలోతల్లిదండ్రులు...** ఐ.పి.ఎల్.సీజన్ శుక్రవారం నుంచి ప్రారంభం కావడం తో జిల్లా లోని యువకుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తొందరగా డబ్బులు సంపాదించాలనే

మిగతా 2లో

## వేమిరెడ్డి దంపతులను గెలిపించుకొంటాము...

- నున్నా శ్రీనివాసులు



2

## ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలి

- కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** నెల్లూరు, ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకావాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ యువతకు పిలుపుని చ్చారు. స్థానిక నెల్లూరు నగరంలోని ఎంజి మాల్ లో ఓటు హక్కు వినియోగం పై సెల్ఫీ పాయింట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి స్వీప్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ఫీ పాయింట్ సెల్ఫీ పాయింట్

మిగతా 2లో

## సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా



2

## అనుమతులు తీసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించండి

రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ .ఏ.యస్.,



2

## లక్షలు వెచ్చించారు... లక్ష్యం మరిచారు



2లో

- అధికారుల ఉదాసీనత.
-లక్ష్యానికి తూట్లు
- నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రం
- ఎరువుల తయారీ ఊసే లేదు

## మంచి వాళ్ళు కావాలో.. రౌడీ రాజకీయాలు చేసేవాళ్లు కావాలో...? ఆలోచించండి...

- కొమరపూడి, ములుముడి గ్రామాల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ఇంటింటా ఎన్నికల ప్రచారం
- వైసీపీ అభ్యర్థి ఆదాలకు బ్రహ్మరథం పట్టిన గ్రామీణ ప్రజలు



2లో

# ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలి

మే11వ తేదీ వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని నెల్లూరు నగరంలోని ప్రజలందరూ వినియోగించు కోవాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.జిల్లాలో 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరం వయస్సు గల యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు గురించి తెలియజేయ డానికి స్వీప్ కార్యక్రమాలను ఈరోజు నుండి జిల్లాలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకో వాలన్నారు.యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ .పి.తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, సిపిఓ ఎస్. రాజు,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, నుడా వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాణి మందా, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, డి.ఆర్. డి. ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,





డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు తీసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించండి

నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నగర 117 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలయ్యేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, ప్రచార కార్యక్రమాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ .ఏ.యస్., సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం నియోజక వర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనలను పాటిస్తూ రాజకీయ పార్టీల ప్రచార హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార మాధ్యమాలను అనుమతులు లేకుండా ప్రదర్శించరాదని తెలియజేశారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీల కార్యాలయాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అనుమతులకు మేరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రతినిధులకు ఎన్నికల నియమ నిబంధనలు తెలియజేయు ప్రతులను అందజేశారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, భయపెట్టడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిఘా బృందాలు నియోజకవర్గంలో పర్యవేక్షిస్తున్నారని, ఎన్నికల కోడ్ ను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అనుసరించాలని కావాలని ఆర్.ఓ సూచించారు.
అనంతరం ఎన్నికల ప్రక్రియలో లౌడ్ స్పీకర్ల వాడకం, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ఏర్పాటు, ఇంటింటికి ప్రచారం, ర్యాలీల నిర్వహణ, కరపత్రాల పంపిణీ, జెండాలు, బ్యానర్ల ప్రదర్శన, వాహనాల అనుమతులు, ఎన్నికల ఖర్చుల అకౌంటింగ్ తదితర అంశాలపై పార్టీల ప్రతినిధులకు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఆర్.ఓ మార్గనిర్దేశకం చేశారు.సమావేశంలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను రిటర్నింగ్ అధికారి నివృత్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ఆద్యంతం ప్రశాంతమైన వాతావరణంలో ముగిసేలా, ఓటరులంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రిటర్నింగ్ అధికారి కోరారు.ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు రితాంబ్ర కౌశిక్, తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు హరికృష్ణ, బీజేపీ ప్రతినిధులు ఎమ్. రాధాకృష్ణ, దినేష్, బిఎస్పీ ప్రతినిధులు శరత్ కుమార్, జానకీ ప్రసాద్, సిపిఎమ్ కె. శ్రీనివాసులు, నరసింహ, తెలుగు జనతా పార్టీ మునిరత్నం, సాదిక్ బాషా, జయ భారత్ నేషనల్ పార్టీ సోమశేఖర్ ఎన్నికల విభాగం అదనపు కమీషనర్ శర్మద, ఏ . ఆర్.ఓ.పి.దేవీ కుమారీ, పి.వెంకట రమణ, ఏ.ఈ.ఆర్.ఓ వెంకటేశ్వరరావ్, టి.పి.ఆర్.ఓ. ప్రసాద్, ఎమ్ కోర్ టీం, ఎస్పెండించర్ టీం, సింగల్ విండో టీం, ఎమ్.సి.సి టీం, ఎన్నికల సిబ్బంది చక్రపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతులను గెలిపించుకొంటాము..



**బుచ్చిరెడ్డిపాళెం (మేజర్న్యూస్) :** తెలుగుదేశం పార్టీపార్లమెంట్, కోవూరు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులను గెలిపించుకొని ప్రభాకర్ రెడ్డి ని పార్లమెంట్ కు, ప్రశాంతి రెడ్డి ని అసెంబ్లీ లో కూర్చోపెడతామని బలిజసంఘం జాతీయ అధ్యక్షులు నున్నా శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆ సంఘానికి చెందిన 100 మంది సభ్యులు తో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థంపుచ్చుకొని, పార్టీ కండువాలు వేయించుకొన్నారు. ఈ సందర్భంగా నున్నా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సేవకులు అయిన వేమిరెడ్డి దంపతులను గెలిపిస్తే నెల్లూరు పార్లమెంట్, కోవూరు అసెంబ్లీ స్థానాలలో ఉన్నా గ్రామాలు అభివృద్ధి చెందుతాయానే నమ్మకం తో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగిందన్నారు.పార్లమెంట్ పరిధిలో ఉన్నా ఏడు నియోజకవర్గాలలో ఉన్నా మా సంఘం సభ్యులు ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యులు గెలుపునకు ఎనలేని కృషి చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని ఆ తెలియజేసారు.ఈ కార్యక్రమం లో తిరువాయి పాటి నందకుమార్, పాశం మల్లికార్జున, రవీంద్రా రెడ్డి, నాగ భూషణ్, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంచి వాళ్ళు కావాలో.. రౌడీ రాజకీయాలు చేసేవాళ్లు కావాలో...? ఆలోచించండి...

నెల్లూరు (మేజర్ న్యూస్) : ప్రజాసేవే జీవిత ఆశయంగా రాజకీయాల్లో ఉన్నానని, తాను ఎక్కడ ప్రాతినిధ్యం వహిస్తే ఆ ప్రాంతం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి రాజకీయాలు చేస్తానని, ఎలాంటి స్వార్థపూరితమైన కార్యక్రమాలు చేయడం తనకు తెలియదని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో మంచి పనులు చేసే మంచి వారు కావాలో..? స్వార్థపూరితమైన రౌడీ రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలో..? ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. మే నెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం రూరల్ మండలంలోని కొమరపూడి ములుముడి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ముందుగా ఆయన కొమరపూడి గ్రామం నుండి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ములుముడి గ్రామంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కొమరపూడి, ములముడి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేసేందుకు విచ్చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఇరుగ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం అందించి బ్రహ్మరథం పట్టారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా చేకూరిన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు మంచి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు.
నెల్లూరు రూరల్ నియోజకవర్గం పోటీ చేస్తున్న తనను, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ప్రజల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైఎస్ఆర్సీపీతోనే సాధ్యమవుతుందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, కొమరపూడి వైసీపీ నాయకులు నెట్టెం శ్రీధర్ రెడ్డి, గట్టుపల్లి ప్రసాద్, చంద్రగిరి చిన్నయ్య, ముత్తంగి వెంకటేశ్వర్లు, సుధాకర్, వల్లభనేని రమణమ్మ, కందమూరు ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, వేమిరెడ్డి హరిశివారెడ్డి తదితరులు తోపాటు ములుముడి గ్రామ వైస్సార్సీపీ నాయకులు దొడ్ల మస్తానయ్య యాదవ్, మురళి, చెంచయ్య, అంకయ్య, శీనయ్, కొమరపూడి - ములుముడి గ్రామాలలో జరిగిన ఇంటింటా ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి లంక రామ శివారెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# పడగ విప్పిన బెట్టింగ్ భూతం...

ఉద్యేశంతో యువకులు ఈ క్రికెట్ బెట్టింగ్లకు దిగి సర్వం కోల్పోతున్నారు. ఈ సీజన్లో బెట్టింగ్ భూతంకు తమ పిల్లలు బలైపోతారని తల్లిదండ్రులు భయపడుతున్నారు.

**ఎన్నికల పనిలో పోలీసులు...** ప్రతి క్రికెట్ సీజన్ ప్రారం భమైన వెంటనే జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ విచ్చలవిడిగా జరుగుతున్న విషయం తెలిసిందే. గతం లో అయితే పోలీసులు ఎక్కడోఒకచోట బెట్టింగ్లను ఆపి యువకులను రక్షించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత ఐ. పి. ఎల్. సీజన్ ప్రారంభం ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నియమా వళి అమలు జరుగుతున్న సమయం లో ప్రారంభమైంది. దీంతో జిల్లా లోని పోలీసులు ఎక్కువ భాగం చెక్ పోస్టల వద్ద బందోబస్తులలో ఉండిపోయారు. దీనిని సాకుగా తీసుకొని జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉంది. జిల్లా పోలీసు అధికారి తగు చొరవ తీసుకొంటే తప్ప ఈ క్రికెట్ బెట్టింగ్ కు అడ్డుకట్ట పడదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

రాపూరు (మేజర్ న్యూస్) నెల్లూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన శ్రీ నరసింహ స్వామి దేవస్థానాన్ని మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు లాంచనాలతో స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. గోనుపల్లి హెలిపాడ్ నుంచి నేరుగా పెంచలకోనకు ఆయన వెళ్లారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలన్న లక్ష్యంతో ఆయన పూజలు నిర్వహించారు.

# లక్షలు వెచ్చించారు... లక్ష్యం మరిచారు

**కొండాపురం,మేజర్ న్యూస్ :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూహారోజూ తడి, పొడిచెత్త సేకరించి వ్యర్థాలతో ఎరువు తయారు చేసి ఆ ఎరువును రైతులకు విక్రయించి గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం తేవాలనే లక్ష్యంతో సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి రేకులతో షెడ్లు వేసి, ఎరువు తయారీ కొరకు అరలను ఏర్పాటు చేసి సంపద సృష్టి కేంద్రాలు నిర్మించారు. చెత్త సేకరణ,ఎరువు తయారీ కొరకు ప్రత్యేకంగా కార్మికులను నియమించారు. చెత్త సేకరణ కొరకు రిక్షాలు, తడి పొడి చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి రంగు డబ్బాలు అందజేశారు. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు వీధి వీధి తిరుగుతూ చెత్త సేకరించి ఆ చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలించిహావిరువు తయారు చేయడం జరగాలి. ఆ ఎరువులు స్థానిక రైతులకు విక్రయించాలి. దీంతో గ్రామపంచాయతీకి అదనపు ఆదాయం అందుతుంది . అయితే మండల కేంద్రమైన కొండాపురం భీమవరపాడు రేణమాల పార్లపల్లి గ్రామంలో చెత్త నుండి చంపద కేంద్రం మొండి గోడల దర్శనమిస్తున్నాయి ఈ విషయంపై పరిమారులు స్థానిక మండల స్థాయి అధికారులు తెలియజేయపరిచిన నిమ్మక నిరీత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శికులు అంటున్నారు అలాగే చెత్త నుండి సంపదహాతయారీ కేంద్రం అధికారుల ఉదాసీనతతో లక్ష్యానికి దూరమైంది. మొదట్లో ఎరువు తయారీ బాగానే ఉన్నా ప్రస్తుతం ఆ ఊసే లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో లక్ష్యానికి తూట్లు పడుతోంది. పారిశుధ్య కార్మికులు తోపుడుబండ్లపై రోజు చెత్త సేకరించి సంపద సృష్టి కేంద్రానికి తరలించకుండా ఊరికి దూరంగా పారవేసి నిప్పు పెడుతున్నారు. దీంతో సంపద సృష్టి కేంద్రం నిరుపయోగంగా మారిపోయింది. అపరిశుభ్ర పరిసరాలతో అలంకార ప్రాయంగా దర్శనమిస్తుంది. ఎరువు తయారీ నిలిచిపోవడంతో గ్రామ పంచాయతీకు అదనపు ఆదాయం అందడం లేదు. విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంపద సృష్టి కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకుని రావాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## క్షయ వ్యాధి గురించి అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** పట్టణం లో క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని అదనపు జిల్లా వైద్యాధికారి మరియు జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే అవగాహన గురించి వవ్వేరు పట్టణ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలోపిహెచ్సి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ప్రజలందరికీ క్షయ వ్యాధి గురించి అవగాహన కలిగించేందుకు పై అధికారులు సూచన మేరకు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ అవగాహన క్షయ వ్యాధి నియంత్రణ వారోత్సవాలలో భాగంగా నాలుగు రోజులపాటు నిర్వహించినట్లు తెలిపారు కార్యక్రమంలో, సూపర్వైజర్ పద్మ , ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కృషి కి పోర్ట్ కు అవార్డు

**ముత్తుకూరు మార్చి 22**అదాని కృష్ణపట్నం పోర్టు లో పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణకుఆరోగ్యం,మరియు భద్రత, వంటి రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి ప్రతిష్టాత్మకమెయిన 2023 అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డును శుక్రవారం అపెక్స్ గ్రీన్ ఇండియా ఫౌండేషన్ న్యూ ఢిల్లీ లో ప్రకటించడం జరిగింది.అవార్డు రావడం పట్ల అదాని కృష్ణపట్నంపోర్ట్ సీఈఓ జి జె రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅదాని కృష్ణపట్నం పోర్ట్ లో ముఖ్యంగా చేపడుతున్న మొక్కల పెంపకం, ఆరోగ్య పరిరక్షణ, భద్రత, పై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం,తో పాటు కాలుష్యనివారణకు ప్రతే క చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ఉద్యోగులు,కార్మికుల నైపుణ్యాభివృకి అదాని కృష్ణపట్నం పోర్ట్ కృషి చేస్తుదన్నారు.
“అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డ్ 2023” కొరకు ఆయా రంగాలలో ఆదర్శప్రాయమైన విజయాలను గుర్తించి సంస్థలకు ప్లాటినం, అవార్డు ను ఫౌండేషన్ ప్రకటించింది.అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డ్ 2023” పర్యావరణ పరిరక్షణను మెరుగుపరచడానికి మరియు మనం పని చేసే ప్రాంతం, నివసించే ప్రాంతాల్లో పర్యావరణ ప్రయోజనాల కోసం దీర్ఘకాలిక మార్పులను సృష్టించేందుకు బాధ్యతాయుతమైన వినూత్న కార్యక్రమాలు మరియు అభ్యాసాలకు గుర్తింపుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్లాటినం అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో మరింతగా పర్యావరణ,పరిరక్షణ,ఆరోగ్య, మరియ భద్రత కృషి చేస్తామన్నారు.

## బిసి బాలికల హాస్టల్ లో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలో వున్న బీసీ బాలికల హాస్టల్ లో డాక్టర్ కిరణ్ రిషిత ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినీలకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వేడి ఆహార పదార్థాలు తినడం, శుద్ధి చేసిన నీటిని తాగాలన్నారు. దీర్ఘకాలంగా దగ్గు, శరీరంపై ఏవేనీ మచ్చలు వున్నట్లైతే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, అరుణ, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు రమణమ్మ, పెంచల నరసమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ సారి సోమిరెడ్డి ఓటమి చెందడం ఖాయం

### -దండకాల కోసమే సోమిరెడ్డి ఆరోపణలు

### ... సోమిరెడ్డికి టిక్కెట్ రావడం సంతోషం

### .. వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు ( మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గంలో వరుసగా ఐదవ సారి సోమిరెడ్డి ఓటమి చెందడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండకాల కోసమే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిత్యం అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయంగా పరిణితి చెందిన సోమిరెడ్డి జిల్లా అధికారులపై తీవ్ర విమర్శలు చేయడం సరికాదన్నారు.
సైదాపురం లో అక్రమ గనుల తవ్వకాల పై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని చెబుతున్నాడని దమ్ముంటే సి.బి.ఐ. విచారణ కోరాలన్నారు. అక్రమ మైనింగ్ పై విచారణ జరపాలని నేను ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సైదాపురంలో గనుల యజమానుల వద్ద సోమిరెడ్డి ముడుపులు తీసుకున్నారని ధ్వజమెత్తారు. పొదలకూరు లో 500కోట్ల విలువైన తెల్లరాయి ని తవ్వి స్టాక్ చేసారని సోమిరెడ్డి ఆరోపించారనిరూ.5 కోట్లు ఆయన చెల్లిస్తే..ఆ స్టాక్ ఇచ్చేలా ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని కోరుతామన్నారు.ఎందుకు అవాస్తవాలు చెప్తారని దీనికి సోమిరెడ్డి సిద్ధమా అంటూ కాకాని ప్రశ్నించారు. యాష్ పాండ్ లో కాంట్రాక్టర్ల నుంచి సోమిరెడ్డి ముడుపులు తీసుకున్నారన్నారు. గతంలో ఆయన మద్దతుదారులు ఇసుక ను అక్రమంగా రవాణా చేశారన్నారు. కోర్టులో దొంగతనం పై సి.బి.ఐ.విచారణ కోరానని ఈ కేసులో నిర్దోషిగా తాను బయటకు వచ్చిన సంగతిని గుర్తు చేశారు. సోమిరెడ్డికి టికెట్ ఇవ్వడం సంతోషమని ఇప్పటికే నాలుగు సార్లు ప్రజలు సరైన తీర్పు ఇచ్చి ఆయన్ని ఇంటికి పంపారన్నారు. సోమిరెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజలు ఆయనకు మరోసారి బుద్ధి చెబుతారన్నారు.సీనియర్ నేత అని చెప్పుకొనే సోమిరెడ్డికి ..టికెట్ రావడమే గొప్ప అన్న చందంగా టపాసులు కాల్చి సంబరాలు చేసుకునే దుస్థితిలో ఉన్నాడని ఎద్దేవా చేశారు.

# సర్వేపల్లి లో సోమిరెడ్డి సమర్ధుడు.

### మూడో జాబితాలో టికెట్ ఖరారు.

### నియోజకవర్గంలో సంబరాలు.

### పలువురు పేర్లతో సర్వే చేసినా.... చివరకు సోమిరెడ్డి అభ్యర్థి.

### గెలిచి తీరుతామంటున్న తెలుగు తమ్ముళ్లు.



**ముత్తుకూరు మార్చి 22 (మేజర్ న్యూస్)** జరగనున్న శాసనసభ ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో పార్టీ అధిష్టానం చివరి వరకు అనేక సర్వేలు చేసినప్పటికీ సర్వేపల్లి టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమర్ధుడు అన్న విషయాన్ని గుర్తించింది. తెలుగుదేశం పార్టీ నాయకత్వం రెండు విడతలుగా టిడిపి అభ్యర్థులను జిల్లాలో ప్రకటించగా రెండు జాబితాల్లో కూడా సోమిరెడ్డి పేరు లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లు కొంత నిరాశకు గురైనప్పటికీ మూడో జాబితా ప్రకటన సంతోషాన్ని నింపింది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో జాబితాలో సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి టికెట్ ను మాజీ మంత్రి సోమిరెడ్డికి కేటాయించడంతో సర్వేపల్లి నియోజకవర్గం లో సంబరాలు జరిగినాయి. ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను టిడిపి నాయకత్వం తీసుకోవడంతో అభ్యర్థి విషయం చాలా వరకు ఆలస్యంగా ఎంపిక రావడం జరిగింది. కచ్చితంగా తమ నాయకుడికే టికెట్ వస్తుందని ఆశిస్తూ ఉన్న తెలుగు తమ్ముళ్లకు, కార్యకర్తలకు పార్టీ అధిష్టానం తీపి కబురు అందించి మూడవ జాబితాలో ఆయన పేరు ఖరారు చేయడంతో ఎట్టకేలకు పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనేకమంది నాయకులు పేర్లతో పార్టీ అధిష్టానం సర్వే చేసినప్పటికీ చివరికి సోమిరెడ్డి పేరే జాబితాలోకి వచ్చింది. సర్వేపల్లి నియోజకవర్గంలో నాలుగు ధపాలుగా సోమిరెడ్డి ఓటమి చెందినప్పటికీ పార్టీలో క్రమశిక్షణ, నిజాయితీగా పని చేస్తున్న అంశాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ అధిష్టానం ఆయనకు టికెట్టు ఇచ్చింది. టికెట్టు ఇవ్వడంతో సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి కచ్చితంగా విజయం సాధిస్తుందని తెలుగు తమ్ముళ్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**20 సంవత్సరాలగా సర్వేపల్లి లో టిడిపి ఎమ్మెల్యే లేరు.**

సర్వేపల్లి నియోజకవర్గంలో 20 సంవత్సరాలు నుంచి తెలుగుదేశం పార్టీ విజయం సాధించకపోవడంతో ఆ పార్టీకి ఎమ్మెల్యే లేకుండా పోయింది. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. వీరికి పోటీగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అప్పట్లో పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ పార్టీని భుజాన వేసుకొని తాను ఉన్నాను అంటూ పార్టీ కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగిన ఘనత సోమిరెడ్డికి ఉంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అనేక దఫాలుగా తిప్పలు పెడుతూ ప్రతిపక్ష పోరాటాన్ని కొనసాగించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ప్రతి విషయంలో సమాధానం చెబుతూ రాజకీయాలు చేస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి కచ్చితంగా సర్వేపల్లి లో టిడిపి జెండా ఎగురవేయాలన్న సంకల్పంతో తెలుగు తమ్ముళ్లు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారు. ఈ దఫా విజయం సాధించాలన్న ఆశ, పౌరుషం టీడీపీ శ్రేణుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. కచ్చితంగా ఈసారి సోమిరెడ్డి అసెంబ్లీకి వెళ్తారని కార్యకర్తలు అంటున్నారు.

# కామాక్షమ్మ మీద ఒట్టేసి చెబుతున్న నమ్మకద్రోహంచేసిన వాళ్ళని నాఇంటి గడప తొక్కనివ్వను

### మళ్లీ గెలిచేది వైఎస్ఆర్సిపినే నేనేందో చూపిస్తా,అందరి లెక్కలు తేలుస్తా

### -కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి



**బుచ్చి రెడ్డి పాలెం (విడవలూరు)మేజర్ న్యూస్ :** విడవలూరు మండలకేంద్రంలోని పూండ్ల అచ్యుత్ రెడ్డి నివాసంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంయల్ఏ మాట్లాడుతూ రాబోయేది వైసిపి ప్రభుత్వమేనని ,మళ్ళీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం, కోవూరులో నేను శాసనసభ్యుడిగా ,నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయ సాయిరెడ్డి గెలవడం తథ్యం అన్ని ఎవరెన్ని డబ్బు మూటలు తీసుకొచ్చి కోవూరు కు వచ్చిన ప్రజలందరూ నమ్మే పరిస్థితిలో లేరని, జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మరొకసారి మమ్మల్ని అధికారంలో కూర్చోబెట్టబోతున్నాయని, అదేవిధంగా నా వెన్నంటే ఉన్న నాయకులకు కాదని మిమ్మల్ని అక్కున చేర్చుకుంటే నావల్ల లాభం పొంది నాకే వెన్నుపోటు పొడుస్తారా మీలాంటి ఎదవల్ని జీవితంలో మర్చిపోను,నేను మారాను మీ సంగతి ఆ భగవంతుడే చూసుకుంటాడు జొన్నవాడ కామాక్షి మీద ప్రమాణం చేసి చెబుతున్న మీలాంటి ఎదవల్ని దుర్మార్గులని నా గడప కూడ తొక్కనివ్వను మీకేం అన్యాయం చేశానుఅన్ని డబ్బులు సంచులు తీసుకొని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గేటు దగ్గర చేరారు మీలాంటి నమ్మకద్రోహులకు ప్రజలే బుద్ధి చెప్తారనిఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్సీబల్లి కల్యాణ చక్రవర్తి, నల్లపురెడ్డి రజిత్ రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మెన్ అనికుమార్ , మండల నాయకులఅచ్యుత్ రెడ్డి , నవీన్ రెడ్డి, మండలంలోని సర్పంచ్లు , ఎంపిటిసిలు, స్థానిక నాయకలులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## వాలెంటర్లపై చర్యలతో ప్రకంపనలు

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గంలో ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత ఎన్నికల నియమావళిని తుచ తప్పక అమలుచేస్తుండడంతో పలువురు ఉద్యోగులపై వేటుపడుతోంది. దాంతో ఉద్యోగ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తూ సర్వత్రా చర్చనీయాంశంగా మారుతుండగా అధికారపార్టీలో ఆందోళనకరంగా, ప్రతిపక్షాల్లో ఆనందకరంగా కన్పిస్తోంది. ఇప్పటికే ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతోపాటు ఒక వాలెంటీర్ ప్రభుత్వ కార్యలయంలో జన్మదినోత్సవవేడుకలు జరుపుకొని ఉద్యోగబాధ్యతలనుండి తప్పించబడడంతోపాటు వారిపై పోలీస్ క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే అధికారులు, సిబ్బంది, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో పదేపదే హెచ్చరించారు. కానీ పట్టించుకొనకుండా ఉన్న చేజర్ల మండలంలో విఆర్వో కెవిఎన్ ప్రసాద్, వాలెంటీర్లు మాతంగి వంశీకృష్ణ, మాతంగి పవన్‌కళ్యాణ్‌లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పాల్గొనడంతో క్రిమినల్ కేసులు నమోదు చేయించామని, సంగం మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో వైసిపి నాయకుల సమక్షంలో జన్మదినోత్సవం జరుపుకున్న ప్రసాద్ అనే వాలెంటీర్‌పై కూడా కేసు నమోదు చేయించామని మధులత వెల్లడించారు. తాజాగా ఏఎస్‌పేట మండలం చౌటభీమవరంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఒక వాలెంటీర్‌పైకూడా వేటువేశారు. ఎన్నికలకోడ్ అమలులో ఉందని, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ కోడ్‌ను ఉల్లంఘించరాదని, ఉల్లంఘించితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆర్డీవో మధుసత హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ఆరంభంలోనే ఈపరిస్థితి నెలకొనడంతో ఉద్యోగులు, వాలెంటీర్లు హడలిపోతున్నాట్లుగా కన్పిస్తున్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సమిష్టికృషి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి సమిష్టి కృషి సాగిద్దామని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్‌జర్నలిస్ట్ నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి సి.హెచ్.మస్తాన్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులో ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గసమావేశం వారు ప్రసంగించారు. జర్నలిస్టుల ఇంటినివేశనపట్టాలు, గ్రూప్ ఇన్సూరెన్స్, నెల్లూరు ప్రెస్‌క్లబ్ నిర్వహణకు ముగ్గురితో కమిటీ ఏర్పాటు, మార్చి23న జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహణ, జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యశాలలనుండి రాయితీ హెల్త్‌కార్డులు పొందడం తదితర అంశాలగురించి చర్చించారు. జర్నలిస్టుల ఇంటినివేశనస్థలపట్టాల విసయమై జిల్లా కమిటీ సభ్యులు చేస్తున్న ప్రత్యేక కృషిని సమావేశంలో కొనియాడి అభినందించారు. ఇంటిస్థలాల అంశం ఏదశలో ఉంది, ఎలా పురోగతి సాధించాలనే విషయమై పలువురు నిశితంగా చర్చించారు. ఈమేరకు తీర్మానాలు చేశారు. జిల్లా హెపవర్‌కమిటీ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలను కోరాలని తీర్మానించారు. ఈసమావేశంలో యూనియన్ జిల్లా నాయకులను ఆత్మకూరు ప్రాంత యూనియన్ ప్రతినిధులు శాలువాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా కోశాధికారి హనోక్, జిల్లాఉపాధ్యక్షుడు కె.దయాశంకర్,ఏపియుడబ్ల్యుజె జిల్లా పూర్వ ఉపాధ్యక్షుడు చిట్టెం శ్రీనివాసులు జిల్లా కార్యవర్గసభ్యులు ప్రతాప్, ఆర్.రమణారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, సి.హెచ్.వి.సుబ్బారావు(బాబు), వేము శ్రీనివాసులు, ఎం.డి.రహమత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలి

**- కలెక్టర్ హరి నారాయణన్**



నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగదు అక్రమ రవాణా జరగ కుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు నిర్వహించి తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల సన్నద్ధంగా జిల్లా ఎన్నికల అధికారులు తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల జరుతున్ననేపథ్యంలో నగదు రవాణా జరగ కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రాజకీయ పార్టీలు ప్రచారాలు ర్యాలీలు చేపట్టే ముందు తప్పనిసరిగా ఎన్నికల ఎన్నికల అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. రాజకీయ పార్టీలు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించే ముందు కూడా ఎన్నికల అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు సంబంధించి ఘర్షణలు వంటివి జరిగినప్పుడు అధికారులు వెంటనే స్పందించాలన్నారు. సంబంధిత సంఘటనలకు సంబంధించిన నివేదికను కూడా ఎన్నికల సంఘానికి తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపులు, మార్పుల కోసం వచ్చినపెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సందర్భంగా నగదు అక్రమ రమణా జరగకుండా తనిఖీలు చెప్పడానికి 18 ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.

# పన్ను బకాయిలు చెల్లించని కారణం చేత మంచినీటి కనెక్షన్ల తొలగింపు

నెల్లూరు కార్పొరేషన్ ( మేజర్ న్యూస్) నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, కుళాయి పన్నుల బకాయిదారులకు సంబంధించిన కుళాయి కనెక్షన్లను కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., ఆదేశాల మేరకు రెవెన్యూ,ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. స్థానిక పోలీస్ కాలనీలోని సిద్ధి విలాస్ అపార్ట్మెంట్ వారు ఇంటి పన్ను రూ. 1,00,00/-రూ.57 ,000/- వేలు పన్ను బకాయి చెల్లించని కారణంగా మొదటి హెచ్చరికగా అపార్ట్మెంట్ కు సరఫరా చేస్తున్న మంచినీటి కుళాయి కనెక్షను తొలగించారు. బకాయిదారులు అందరూ వెంటనే పన్నులను చెల్లించాలని, లేదంటే వారికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేస్తామని కమిషనర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.



# విద్యార్థినిలు చట్టాలపట్ల అవగాహన పొందాలి -న్యాయమూర్తి రాజేష్

ఆత్మకూరు,మేజర్‌న్యూస్:విద్యార్థినిలు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆత్మకూరు సీనియర్ సివిల్‌జడ్జి బి.రాజేష్ కోరారు. శుక్రవారం అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌సి బాలికల వసతిగృహంలో మండల న్యాయసేవాధికారసంఘం ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. అధ్యక్షత వహించిన మండల న్యాయసేవాధికారసంఘం చైర్మెన్, న్యాయమూర్తి రాజేష్ మాట్లాడుతూ చట్టాలపట్ల విద్యార్థి దశనుండే అవగాహన కలిగిఉంటే ఎంతో ప్రయోజనకరమని, అవసరసమయాల్లో సత్వర న్యాయం పొందగలరని, ఇతరులకు సాయపడగలరని రాజేష్ పేర్కొన్నారు. ఈసదస్సులో వసతిగృహ ఇన్‌చార్జ్ సంక్షేమాధికారిణి ఏ.స్పందన, కోర్టు ఉద్యోగిని పద్మావతి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# .ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిస్తే ప్రయోజనం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసే కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మంచి ధర లభిస్తుందని, దళారుల మాట నమ్మి నష్టపోవద్దని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కిషోర్ కోరారు. ఆయన శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వరిధాన్యంను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో రైతులు 7608 ఎకరాల్లో కెఎన్‌ఎం1638, ఆర్ఎన్ఆర్1504బి రకాల వరి సాగుచేసి ఫిబ్రవరి రెండవ వారంనుండి కోతలు ప్రారంభించారన్నారు. కెఎన్ఎం1638కరం ధాన్యం ఒక్క పుట్టిని 22500రూపాయలకు, ఆర్ఎన్ఆర్1504బి ధాన్యాన్ని 23500రూపాయలకు కొనుగోలు జరిగిందన్నారు. కాగా గ్రామాల్లో దళారులు కెఎన్ఎం163బి ధాన్యాన్ని 19500రూపాయలకు, ఆర్ ఎన్ఆర్ 1504బి ధాన్యాన్ని 21500రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులు ఈవిధంగా నష్టపోకుండా తమ ధాన్యాన్ని రైతుభరోసాకేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీసమద్దతు ధర 850కిలోలకు18725రూపాయలు లభిస్తుందన్నారు. ధాన్యం తరలింపుకు గోనెసంచులు ఉచితమని ఆయన తెలిపారు. ధాన్యం రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తుందని కిషోర్ పేర్కొన్నారు. రైతులు ధాళారుల వద్ద నష్టపోకుండా తమ సమీప రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని కిషోర్ కోరారు.

## నేడు పంచేడు కు విజయసాయి రెడ్డి రాక.

**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )**బుచ్చి రెడ్డి పాలెం మండలం లోని పంచేడు గ్రామం కు వైస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి వేణుంభాక విజయసాయి రెడ్డి, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. అనంతరం గ్రామం లోని సూరా సురేంద్రనాథ్ రెడ్డి ఇంట్లో జరిగే పూజా కార్యక్రమం లో పాల్గొని అనంతరం జొన్నవాడ దేవస్థానం ని సందర్శిస్తారు.

## పెంచలకోనలో చంద్రబాబు



**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం గోనుపల్లి గ్రామం నందు హెలికాప్టర్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రావడంతో మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ ఆయనకు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు అక్కడనుండి పెంచలకోనలో వెలసి ఉన్న శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోనికి ప్రవేశించగా ఆలయ సిబ్బంది ఈవో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు తధానంతరం ఆయన ఉండవల్లికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్తలూరులో జొన్నలను పరిశీలించిన జిల్లా అధికారులు



**చేజర్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిత్తలూరు గ్రామంలో పండిన జొన్నలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. జొన్నలు ప్రస్తుతం బయట మార్కెట్ లో ఒక క్వింటాళ్ళ కు 2400 రూపాయలు కొనుగోలు జరుగుతుందని రైతులు తెలిపారు. వరి ధాన్యానికి కూడా ధర బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సాజి రావు, ఏఈఓ విఏఏ రైతులు పాల్గొన్నారు.

## కోడ్ ఉంది తస్మాన్ జాగ్రత్త..! సాగర ఎంపీడీవో

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున టీం లీడర్లు జాగ్రత్తగా ఉండాలని అనంతసాగర ఎంపీడీవో తాజ్ మసూర్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో టీం లీడర్లకు, సభ్యుల తో సమావేశం నిర్వహించారు. ఎం సి సి లో భాగంగా మీ మీ పరిధిలో ఎలాంటి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు బోర్డులు లేకుండా చూసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వారి వాహనాలకు పార్టీల స్టిక్కర్లు అంటించుకోరాదని, స్టేటస్ లో కూడా ఎలాంటి నేతల ఫోటోలు పెట్టుకోరాదని తెలిపారు. మండలంలో ఇప్పటికే ఇద్దరు వాలంటీర్లపై ఎన్నికల పరిశీలన అధికారులు చర్యలు తీసుకున్న విషయాన్ని తెలిపారు. ఈ రెండు నెలలపాటు మీ ప్రాంతాలలో నిశిత పరిశీలనను చేపట్టాలని అన్నారు. ఆదమరిస్తే ఎన్నికల పర నిబంధన కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# హైలెవల్ కెనాల్ పూర్తితో సమృద్ధిగా సాగునీరు

### మాజీ ఎంపీ మేకపాటి

### బాటలో రచ్చబండ కార్యక్రమం నిర్వహణ



**మర్రిపాడు (మేజర్ న్యూస్ ):**ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల మెట్ట ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సమృద్ధిగా సాగునీరు అందించేందుకు హైలెవల్ కెనాల్ నిర్మాణాన్ని ప్రారంభించారని, రానున్న 3 సంవత్సరాల కాలంలో దానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తప్పక పూర్తి చేస్తారని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మర్రిపాడు మండలం బాటలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు.యేనేపల్లి ఎస్సీ కాలనీలో వాటర్ ప్లాంట్, తమ గ్రామాల్లోని భూములను అటవీశాఖ నుండి మినహాయింపుకు ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని, హైలెవల్ కెనాల్ ద్వారా నాగినేనిగుంట, బాట, సింగనపల్లి గ్రామాలకు సాగునీటిని అందించాలి, గ్రామాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను పూర్తి చేయాలని, బీసీ కాలనీలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందచేయాలని మాజీ ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తమ కుటుంబ బాధ్యత అని, నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూనే ఉన్నామని, ముఖ్యంగా మర్రిపాడు మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసేలా హైలెవల్ కెనాల్ ఏర్పాటుకు అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.రానున్న మూడేళ్ల కాలంలో హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేసి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీటిని అందచేస్తామని అన్నారు. గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ప్రజలు ఇప్పటి వరకు అందుకున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రజలు బాధ్యత తీసుకోవాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తమ కుమారుడు విక్రమ్ రెడ్డి పోటి చేస్తున్నారని, వీరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## విశాఖను డ్రగ్స్ రాజధానిగా చేసిన ఘనత జగన్ కే దక్కుతుంది- గద్దె రామకృష్ణ



**కొండాపురం మేజర్ న్యూస్** తెలుగుదేశం యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ మాట్లాడుతూ... ఇటీవల ఇంటర్ పోల్ ఇచ్చిన సమాచారంతో సిబిఐ అధికారులు నిన్న చేపట్టిన ఆపరేషన్ గరుడలో బ్రెజిల్ నుంచి విశాఖకు 25 వేల కేజీల డ్రగ్స్ తో వైసీపీ మాదకద్రవ్యాల ముఠా పట్టుబడిన భాగోతం అందరికీ తెలిసిన విషయమే. చివరికి విశాఖ నగరాన్ని గంజాయి ఎగుమతుల్లో, డ్రగ్స్ దిగుమతుల్లో నెంబర్ వన్ చేసాడు జగన్ రెడ్డి. "సిటీ ఆఫ్ డెస్టినీ" ని కాస్తా "సిటీ ఆఫ్ డ్రగ్స్" గా మార్చేశారు వైకాపా నేతలు. విశాఖ ను పరిపాలన రాజధానిగా కాదు డ్రగ్స్ రాజధాని గా చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగుతున్నాయి. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు లింకులు మాత్రం తాడేపల్లి ప్యాలెస్ నుంచే బయటపడుతున్నాయి. నాడు 2021 లో విజయవాడలో (తాలిబన్ టు తాడేపల్లి) రూ.21 వేల కోట్ల విలువ చేసే హెరాయిన్ పట్టుపడితే నేడు విశాఖలో (బ్రెజిల్ తో తాడేపల్లి) రూ.1.60 లక్ష కోట్ల విలువ చేసే కొకెయిన్ ను సీజ్ చేయడం జరిగింది. %చీూ్రాణఐ=% గణాంకాల ప్రకారం గడిచిన అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో డ్రగ్స్ కి బానిసైన వారి శాతం దాదాపుగా 600% పెరిగింది. అంటే, 2018-19 లో 1752 మంది ఉంటే 2021-22 కి ఆ సంఖ్య 15,295 కి పెరిగింది. నవ్యాంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ని కాస్తా జగన్ రెడ్డి డ్రగ్గాంధ్రప్రదేశ్ గా దిగజార్చడం సిగ్గుచేటు. ఆంధ్రప్రదేశ్ యువత ఇప్పటికైనా మేలుకొని విచక్షణతో వ్యవహరించి ఇంకో 50 రోజుల్లో రాబోయే ఎన్నికలలో తమ ఓటు అనే ఆయుధంతో ఈ అరాచకపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి జగన్ రెడ్డి పాలన నుంచి ఈ రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా యువతకి పిలుపునిచ్చారు.

## భారీ బైక్ ర్యాలీతో కదిలిన గట్టుపల్లి వైసీపీ నేతలు



**జలదంకి,మేజర్ న్యూస్ :-**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీభారీ బైక్ ర్యాలీ కి బయలుదేరిన జలదంకి మండలం గట్టుపల్లీ సర్పంచ్ కాకాని ప్రశాంతి ఆధ్వర్యంలో బయలుదేరిన కార్యకర్తలుగట్టుపల్లీ నుంచి 120బైకులు బయలుదేరడం జరిగినది.జమ్మలపాలెం నుండి బ్రాహ్మణక్రాక వరకు బైక్ ర్యాలీలోశ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ విజయసాయిరెడ్డిప్రత్యేక అతిథిగా బహిరంగ సభనుజయప్రదం చేయాలని బయలుదేరిన గట్టుపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు కాకాని మహదేవయ్య,కాకాని జనార్దన్,వట్టికాళ్ళ మాలాద్రి, దానం రమేష్, సయ్యద్ అబ్దుల్ అజీజ్, దానం ముసలి కొండయ్య, కసుకుర్తి శ్రీహరి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతతత్వ పార్టీలతో చంద్రబాబు పొత్తు.

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి.



**ముత్తుకూరు మార్చి 22( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మతతత్వ పార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వస్తున్నారని ఈ విషయాన్ని మైనార్టీలు గమనించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమికి అధికారం వచ్చే ప్రసక్తే లేదని కలగానే మిగిలిపోతుందని మంత్రి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సందిగ్ధం ఉన్నటువంటి టిడిపి అభ్యర్థి విషయం కొలిక్కి వచ్చిందని పోటీ చేయబోతున్న టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి ఎటువంటి చూసి ప్రజల ఓట్లు వేయాలన్నారు. టిడిపి పరిపాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో స్పష్టత ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. టిడిపి అధికారంలో ఉండగా నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ ప్రజలకు ఇవ్వకపోగా తామస్తే బ్యాలెన్స్ ఇస్తామంటూ చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఏపీ జెన్కో ప్రాజెక్టులో నిరుద్యోగులు ధర్నాలు చేసినప్పుడు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన సోమిరెడ్డి ఉద్యోగాలు ఇవ్వలేదు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 200 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సోమిరెడ్డి అవినీతికి ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారని ఈ విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలని మంత్రి కాకాణి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో పేదలను ఆదుకున్నామని రాష్ట్ర మంత్రి తెలిపారు. సోమిరెడ్డి ఓట్లు అడగాలంటే ముందు చేసిన అభివృద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, వైకాపా సర్పంచులు కనకయ్య ,ప్రతాప్, విజయ్ కుమార్, ఆలపాక శ్రీనివాసులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దుకాణాల వద్ద చెత్త బుట్టలు తప్పనిసరి

**పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు**

**నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు**

**- ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**



నెల్లూరు కార్పొరేషన్ ( మేజర్ న్యూస్)నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య కేంద్రాలు, రోడ్డు మార్జిన్ వ్యాపారులు, తోపుడు బండ్లు, టీ, టిఫిన్ అంగళ్లు, కేఫ్ లు, టెంకాయల అంగళ్లు, జ్యూస్ షాపులు తదితర వ్యాపారాల నిర్వాహకులు తమ ప్రాంగణంలో చెత్త బుట్టలను తప్పనిసరిగా ఉంచుకుని, కొనుగోలు దారులు వాటిని వినియోగించేలా సూచనలను దుకాణాల్లో ప్రదర్శించాలని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. సంతపేట, హరనాథ పురం, బాలాజీ నగర్, రాంజీ నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ పారిశుద్ధ్య నిర్వహణ పనులను డాక్టర్ శుక్రవారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక దుకాణాల నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటిపై నగర పాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హెచ్చరించారు. డ్రైను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలను వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతాయని, ప్రతిఒక్కరూ క్రమశిక్షణగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను డాక్టర్ పర్యవేక్షించారు.ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు తరలించారు. వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని డాక్టర్ స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకుని అన్ని మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమంతప్పకుండా చేపడుతున్నామని డాక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్, పిచికారీ చర్యలను డివిజన్ల వారీగా ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని డాక్టర్ వివరించారు. 22వ డివిజన్ బ్యాంక్ కాలనీలో శానిటేషన్ సూపర్ వైజర్ శేషయ్య ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. నిషేధితప్లాస్టిక్ ను జప్తు చేసుకుని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీసాలు మెలేసినా...తొడలు కొట్టినా..ఛాలెంజ్ చేసినా ఏం కాదు...!

**- నగర ఎమ్మెల్యే పై నారాయణ సెటైర్లు**

**- ప్రజలేమి అమాయకులు కాదు...**

**- దుమ్ములేని నెల్లూరు నగరం కోసమే ఎండ్ టూ ఎండ్ రోడ్స్ వేశాం**

**- ఇల్లులేని ప్రతీపేదవాడికి ఇల్లు ఇస్తా**

**- ప్రజల్ని మోసం చేయకూడదు**

**- రాబోయేది మన ప్రభుత్వమే...కాబోయే సీఎం చంద్రబాబే**

**- నెల్లూరులో పెండింగ్ ప్రాజెక్టులన్నీ కంప్లీట్ చేస్తా**

**- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 40వ డివిజన్లో బాబు షూరిటీ - భవిష్యత గ్యారెంటీ**



నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)....మీరుమీసాలు మెలేసినాతొడలు కొట్టినాఛాలెంజ్ లు చేసినాఏం కాదని ప్రజలేమి అయాకులు కాదనిఅన్నీ గమనిస్తూనే ఉన్నారని నగర ఎమ్మెల్యేపై నెల్లూరుసిటీ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ సెటైర్లు వేశారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన నెల్లూరు నగరం 40వ డివిజన్ లోని మూలాపేట, కొండదిబ్బ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన ఇంటింటికెళ్లి ప్రజల్ని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మ మీ సమస్యలు చెప్పండి నేను రాగానే అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధిని 2019 నుంచి 2014 వరకు జరిగిన డెవలప్ మెంట్ ని ప్రజలే కంప్యార్ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలేమి అమాయకులు కాదని మీరు మీసాలు మెలిసినా తొడలు కొట్టినా ఛాలెంజ్ చేసినా ఏం కాదు...! అవి కేవలం పేపర్ లో టీవీ లో వస్తే ఆ రోజుకారోజే బాగుంటాయని వైసీపీ నేతలకి ఆయన చురకలంటించారు. ప్రజలకి కావాల్సింది అవి కాదని డెవలప్ మెంట్, మౌలిక వసతులని తెలిపారు. టీడీపీ హయాంలోనే వేసిన ఎండ్ టూ ఎండ్ రోడ్లు వల్లే ఈ రోజు దుమ్ము లేని నెల్లూరు నగరంగా మారిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద కంపెనీలతో మాట్లాడి హై క్వాలిటీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇంకో ప్రధాన సమస్య దోమలేనని ఎక్కడకెళ్లినా ప్రజలు దోమల ప్రాబ్లమే నా దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. దోమలు పోవాలంటే మందు కొట్టడమో కాలువల్లో క్లీన్ చేయటం కాదన్నారు. దానికి ఒకటే మార్గమని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ అని తెలిపారు. నెల్లూరు నగరమంతా పైపులైన్స్ వేశామని 90 శాతం వర్క్ పూర్తి చేశామని ఆ పది శాతం పూర్తి చేసి దోమలు లేని నగరంగా మారిపోయేదన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఐదేళ్లలో ఆ పది శాతాన్ని పూర్తి చేయలేదని మండిపడ్డారు. అదే విధంగా రూ. 550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ తీసుకువచ్చామని దానిని కూడా అలాగే వదిలేశారన్నారు. ప్రజలందరికి స్వచ్ఛమైన నీరు అందించాలన్న ఉద్దేశంతోనే 37 కిలోమీటర్ల నుంచి పైపులైన్ వేయడం జరిగిందన్నారు. ప్రధానంగా నిరుపేదలు కొంత మంది సార్ మేము ఇల్లు కోసం రూ. లక్ష కట్టాం 25వేలు కట్టాం ఇవ్వలేదని నా దృష్టికి తీసుకువస్తున్నారని చెప్పారు. నేను అధికారంలోకి రాగానే మొదటిగా ఇల్లులేని ప్రతీపేదవాడికి ఇల్లు కట్టి ఇస్తానని హామీ ఇచ్చారు. కావాలంటే... కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి మరో 43వేల ఇల్లు కూడా మంజూరు చేయిస్తానని చెప్పారు. కొన్ని డివిజన్లలో పట్టాలని చెప్పి కాగితాలు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. 2024లో తెలుగుదేశం ఉమ్మడి కూటమి అధికారంలోకి రాబోతుందని ఖచ్చితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, టిడ్కో ఇళ్ల సమస్యను కంప్లీట్ చేస్తానని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కావ్య, వేమిరెడ్డి కోసం తరలివచ్చిన ఊళ్లకు ఊళ్ళు

**- మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

**- పసుపుమయం అయిన దగదర్తి**

**- ఈ ఐదేళ్లలో అభివృద్ధి లేదన్న బీద రవిచంద్ర**

**- యువతకు ఉపాధి రావాలంటే బాబు రావాలన్న కావ్య**

**- రాబోయేది టీడీపీ ప్రభుత్వం అని తేల్చి చెప్పిన విపిఆర్**



దగదర్తి మేజర్ న్యూస్:-నెల్లూరు జిల్లా టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గురువారం దగదర్తి మండలానికి విచ్చేయడంతో వారికి మద్దతు తెలపడానికి, ఆశీర్వదించడానికి మండలంలోని ఊళ్లకు ఊళ్ళ ప్రజలు తరలి వచ్చారు.. మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సమక్షంలో నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల పరిచయ కార్యక్రమానికి దగదర్తి మండల ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. జెండాలు చేపట్టి, పూల వర్షం కురిపిస్తూ తెలుగు తమ్ముళ్లు దగదర్తి ని పసుపుమయం చేశారు. భారీగా బాణా సంచా పేలుస్తూ, అభిమానులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. డీజే డప్పులతో ఉర్రూతలూగించారు. అనంతరం ప్రచార రథం ఎక్కిన నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ చేపట్టారు. భారీగా తరలివచ్చిన జనంతో జాతరను మించిన పసుపు జాతర దగదర్తి లో జరిగింది. శాలువ, బొకే లతో అభ్యర్థులు ఇరువురిని సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దగదర్తి మండలం లోని పలువురు నేతలు వైసీపీ నుండి టీడీపీ లో చేరారు.. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ బీద మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరిగే విజయోత్సవ ర్యాలీ లా పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారని మాలేపాటి సోదరులను అభినందించారు.. 42 సంవత్సరాలుగా టీడీపీ జెండాను రెపరెపలాడిస్తున్న కుటుంబం మాలేపాటి కుటుంబం అని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వం తీసుకోచ్చిన డిఎం, డిఆర్ ఛానెల్ పనులు ఈ వైసీపీ 5 ఏళ్ల పాలనలో పూర్తయ్యాయా? అని ప్రశ్నించారు.. ఎయిర్ పోర్టు లో ఒక్క ఇటుక అయినా పెట్టారా? అని విమర్శించారు.. ఎయిర్ పోర్టు తరలిపోతున్న అడ్డుకోలేక పోయారని అన్నారు.. వైసీపీ పాలనలో దగదర్తి మండలంలో ఒక్క ఇండస్ట్రీ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. సిమెంట్ రోడ్లు, చెరువులు, కాలువలు చేసింది, అన్ని విధాల అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా ఎమ్మెల్యే గ్రావెల్ తవ్వుకున్న పరిస్థితి మనం చూశామని అన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ లెవెల్ లో కష్టపడి పనిచేసి టీడీపీ కి మెజారిటీ తీసుకురావాలని, ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేసి చూపుతామని ఆయన తెలిపారు.. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి గారు మాట్లాడుతూ పారిశ్రామికంగా మన ప్రాంతం అభివృద్ధి చెందితేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అభివృద్ధి చేసే చంద్రబాబు గారిని మనం గెలిపించుకోవాలన్నారు. ప్రస్తుతం అందుతున్న పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా బాబు గారు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఇందులో ఎలాంటి సందేహాలు వద్దని అన్నారు. దగదర్తి లో ఎయిర్ పోర్టు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎంపీ గా నన్ను, ఎమ్మెల్యే గా క్రిష్ణారెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని, అభివృద్ధి చేసే చంద్రబాబు వస్తేనే రాష్ట్రం గాడిలో పడుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రహీం, కావలి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, శ్రీహరి నాయుడు, పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# ఎన్నికల విధుల పై అవగాహన



**వరికుంటపాడు మేజర్ న్యూస్:** ఎన్నికల విధులు పై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఆయా శాఖ అధికారులతో వరికుంటపాడు శ్రీ శక్తి భవనంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అధికారి తోట వెంకట కృష్ణకుమారి ఏ ఈ ఆర్ ఓ అధికారి అరుణాదేవి ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయా శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూవాలంటీర్లు గాని, ప్రభుత్వ ఉద్యోగులు గాని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ పార్టీలతో ప్రచారంలో పాల్గొంటే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మండలం లోని నిబంధనలు ఉల్లంఘించిన వారికీ ఇప్పటికే రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల నియమవళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు మేరకు రాజకీయ నాయకుల విగ్రహాలకు తప్పనిసరిగా ముసుగులు వేయాలన్నారు. శిలాఫలకాలు రాజకీయ నాయకుల బొమ్మలు కనబడకుండా జాగ్రత్తలు చేపట్టాలని విద్యుత్ స్థంబాలకు ఏదైనా రాజకీయ నాయకుల బొమ్మలు, జెండాలు,ఫ్లెక్సీలు లేకుండా, బహిరంగ గోడలపై రాజకీయ వ్రాతలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎన్నికల విధులకు కేటాయించబడిన సిబ్బంది శిక్షణ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలకు హాజరు గాని సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు .ఈ సమావేశంలో మండలంలోని ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత ఉండాలి



**ఉదయగిరి, దుత్తలూరు మేజర్ న్యూస్.**ఒకటి రెండు వారాలు కు మించి దగ్గు జ్వరం బరువు తగ్గడం ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలని వైద్యులు శివ కల్పన మనోజ్ఞ ఆయుబ్ అఫ్సర్ లో పేర్కొన్నారు శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ కోళ్ల వీధి నాగులబావీధి బ్రాహ్మణ వీధి మీదుగా ఆవరణలో మనవహారం నిర్వహించి నరవాడదుత్తలూరు కేంద్రాల పరిధిలో ప్రజలకు అవగాహన సదస్సులు నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తి అయ్యేవరకు ఉచితంగా మందులతో పాటు ఆ వ్యక్తికి నెలకు 500 రూపాయల పౌష్టికాహార ఆహార నిమిత్తం అందించడం జరుగుతుందన్నారు20 25 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా అంతం చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకున్నన్నారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఓలు రియాజ్ ఖాజాముద్దీన్ షఫీ శివా షబీర్ భోగ్యం వెంకటేశ్వర్లు నౌషాద్ చెన్నయ్య హసన్ అయ్యా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాన్ని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాళెం జలాశయాన్ని శుక్రవారం ట్రైనీ కలెక్టర్ సంజనాసిన్హా జలవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయ నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభించారు. ఎప్పటికి పూర్తయ్యిందని, జలాశయానికి నీరు ఎక్కడ వస్తుందని, జలాశయం కింద ఆయ కట్టు సాగు ఎంత ఉందని అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఆనంతరం జలాశయ గేట్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం పరిధిలో విదులు నిర్వహించే లస్కర్లు తమకు గత కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లి మంజూరు చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ఉదయగిరి ఆనకట్ట, పెద్దచెరువులను సైతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రమౌళి, ఏఈలు సురేష్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాలను వెలకితీయాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలు, నైపుణ్యాలను వెలికితీసే విధంగా బోధన చేయాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్వలి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎన్బీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని, రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పాఠశాలల్లో రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఏప్రిల్ జరిగే ఎస్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీసీపల్లిలో పొగాకు ధరలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం రైతులు 725 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 584 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 124 పొగాకు బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్ - 31, నోబి - 78, సి.ఆర్ -15 గా పరిగణించబడ్డాయన్నారు. వేలంలో వివిధ కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 1,70,64,468 కోట్ల రూపాయలు వెచ్చించి 74,803 వేల కేజీల పొగాకు కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 230 రూపాయలు పలుకుగా కనిష్టధర 227 పలికి సరాసరి మొత్తం మీద 229.75 రూపాయలుగా నమోదయింది.

## వి ఎస్ యు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు నా ఓటు నా భవిష్యత్తు.




**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు దత్తత గ్రామమైన కాకుటూరులో నా ఓటు నా భవిష్యత్తు పై ఓటు పట్ల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటును నమోదు చేసుకోవాలని ప్రతి ఓటు యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించడానికి జాతీయ ఓటరు అవగాహన పోటీ నా ఓటు నా భవిష్యత్తు ఒక ఓటు యొక్క శక్తి కూడా అని అన్నారు. దత్తత గ్రామమైన కాకుటూరులో వెయ్యి పైగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే. విద్యా ప్రభాకర్,డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, డాక్టర్ యు. అనిల్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో పౌష్టికాహార పక్షోత్సవాలు.



**బోగోలు మేజర్ న్యూస్ :-**బోగోలు మండలం చెంచులక్ష్మి పురం -2 అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు బలవర్ధకమైన ఆహారాన్ని సమపాలల్లో తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలకు మంచిదని బాలింతలు ఆకు కూరలు, చిరుధాన్యాల ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చని గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని, బాలింతలు పౌష్టికాహారమైన పాలు బిడ్డలకు అందించవచ్చని బోగోలు సెక్టార్ సూపర్వైజర్ కే. కోటేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే కోటేశ్వరి, ఏఎన్ఎం జోష్న, ఎంఎల్ హెచ్పి జాన్, ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి టికెట్టు ఖరారు పై సంబరాలు.



**ముత్తుకూరు మార్చి 22( మేజర్ న్యూస్)** మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మూడో జాబితాలో తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం టిక్కెట్ ఖరారు చేయడంతో బ్రహ్మ దేవి సెంటర్ నందు శుక్రవారం టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడారు. ఆ పార్టీ ఐటీ విభాగం నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు మాట్లాడుతూ కచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వల్లూరు మోహన్ రావు,బొబ్బేపల్లి అంకయ్య,మారుబోయిన రవి, చలపతి,శివప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా......



**జలదంకి, మేజర్ న్యూస్ :-**జలదం మండల కేంద్రమైన జలదంకి పంచాయతీ లో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ-బీజేపీ- జనసేన అభ్యర్థి శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి సూచనలతో మండల ఐ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మరియు 294 వ బూత్ ఇంచార్జ్ ఏగూరి రఘు ఆధ్వర్యంలోఉదయగిరి మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే..... యువకుడు... విద్యావంతుడు.... స్నేహశీలి.. మృదుస్వభావి.. అన్నా ..అంటే ఆదుకునే వ్యక్తిత్వం ఉన్నటువంటి టిడిపి- బిజెపి -జనసేన ఉమ్మడి అభ్యర్థి ని అత్యధిక మెజారిటీతో గెలుపే లక్ష్యంగా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరమైన పథకాలను ప్రతి ఇంటికి వివరిస్తూ టీడిపి- బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం....రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం. కార్యక్రమంలో చెరుకూరు మహదేవ, ఏగూరి రాజా, పోతుపోగు బెన్ని బాబు, కొత్త ఇస్మాయిల్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి మారు పేరు నారాయణ, వీపీఆర్

**- పరిచయం అవసరం లేని వ్యక్తులు వీరు**

**- డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు**

**- ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారు**

**- నమ్మకానికి ఓటేసినెల్లూరుని అభివృద్ధి చేసుకోండి**

**- ప్రజల్ని అభ్యర్థించిన కోవూరు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి**

**- 16వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ**

**- ఇద్దరికి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు**



**నెల్లూరు కార్పొరేషన్ ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం 16వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ పాల్గొన్నారు. ముందుగా వీరికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి డివిజన్‌లో వినాయకుడి గుడి, ఆంజనేయస్వామి గుడి వీధులు, ఆదిత్య నగర్ చిల్డ్రన్స్ పార్క్ ఆపోజిట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికెళ్లి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని వారు అభ్యర్థించారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు ఈ డివిజన్‌లోని ఆంజనేయస్వామి, విఘ్నేశ్వర స్వామిల ఆశీస్సులు తీసుకొని ప్రచారం ప్రారంభించామని చెప్పారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణలు అంటే పరిచయం అవసరం లేని వ్యక్తులని చెప్పారు. ఇద్దరు కూడా మంచి తనం మానవత్వం మూర్తీభవించిన మనుషులని ప్రశంసించారు. వీరిద్దరూ డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేయాలని నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా డెవలప్ చేయాలన్న మంచి ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. ఈ కాంబినేషన్ చాలా అరుదని మంచి లక్ష్యంతోనే పోటీ చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి ఎంపీగా ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని అభ్యర్థించారు. ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడారు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణలు నమ్మకానికి మారు పేరు అని తెలిపారు. వారిద్దరిని మీరు గెలిపించుకొని గుండెల మీద చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్రపోవచ్చని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణలను భారీ మెజారిటీతో విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు. వీరిద్దరితోనే నెల్లూరు అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

# 365 రోజులూ ప్రజలకు అందుబాటులో ఉంటా

**ప్రజా సమస్యల పరిష్కారానికే నా మొదటి ప్రాధాన్యత**

**ఉదయగిరిని అభివృద్ధి పథాన నడిపిస్తా**

**రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఉదయగిరిలో నమోదు కావాలి**

**ప్రతిపక్ష అభ్యర్థులు ఎన్ఆర్ఐలు,, విదేశాల్లో వ్యాపారాలు చేసే వ్యక్తులు**

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ విజయసాయి రెడ్డి**



**ఉదయగిరిమేజర్ న్యూస్.**ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తానని, రాజకీయాలు తప్ప వేరే వ్యాపకాలు తనకేమీ లేవని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వి. విజయసాయి రెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం జమ్మలపాలెం లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, వైఎస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పర్వతనేని శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ తాను నెల్లూరులో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఢిల్లీలో పార్లమెంటుకు, కాబోయే రాష్ట్ర పరిపాలన రాజధాని విశాఖపట్నం కి వెళ్లినపుడు నెల్లూరులోని తన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, ఫోన్ ద్వారా ప్రజలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం తెదేపా అభ్యర్థి కాకర్ల సురేష్ ఒక ఎన్ఆర్ఐ అలాగే మరో అభ్యర్థికి ఆఫ్రికాలో, ఇండోనేషియా, దుబాయ్ లో వ్యాపారాలు ఉన్నాయి. గత 5 సంవత్సరాల కాలంలో తేదేపా అభ్యర్థులుగా ప్రకటించిన వారు ఎన్ని రోజులు ఇండియాలో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అటువంటి వారిని ఎన్నుకుంటే ప్రజలకు ఏ విధంగా సేవ చేయగలరో ఓటర్లు ఆలోచించాలని కోరారు. తాము ఎన్ఆర్ఐలు కామని, విదేశాల్లో వ్యాపారాలు లేవని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే ఫుల్ టైం రాజకీయవేత్తలమని అన్నారు. 1983లో శ్రీ మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజకీయంలో ప్రవేశించారని 45 సంవత్సరాలుగా విశ్రాంతి లేకుండా ప్రజాసేవలో మేకపాటి కుటుంబం ఉందని అన్నారు. గౌతం రెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఉదయగిరికి చేసిన సేవలతో ఇక్కడి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉండే మేకపాటి కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని, ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు ఒక్క నెల్లూరులోనే రెండు పోర్టులు ఉన్నాయని గ్రహించాలని, రామాయపట్నం పోర్టు జగన్ ప్రభుత్వంలో రికార్డు సమయంలో నిర్మించబడిందని గ్రహించాలని అన్నారు. అభివృద్ధి జగనలేదన్న ప్రతిపక్షాలు నోళ్లు సమాధానంలో మూయించాలని కోరారు. సోమశిల ప్రాజక్టుకు సంబందించి పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని. అక్కడి నుంచి నీటిని చెరువుల్లోకి తీసుకొచ్చి జలదంకి సాగునీటి, తాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయని అన్నారు. ఉదయగిరిలో రోడ్లు అభివృద్ధి చేసి చేపిస్తామని. రోడ్లు విస్తరణ, రోడ్లు మరమ్మత్తులు చేపడతామని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు చదును చేసిన దానికి బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని. దాన్ని ఎన్నికల కోడ్ అనంతరం క్లియర్ చేస్తామని అన్నారు. అలాగే ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే తప్పక పరిష్కరిస్తామని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని రాజగోపాల్ రెడ్డితో కలిసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. తాను గడప గడపకూ కార్యక్రమంలో ప్రతి ఇంటి గడప లో అడుగుపెట్టానని ప్రజలందరి అభిప్రాయాలు తెలుసుకున్నానని అన్నారు. సుపరిపాలనతో చరిత్రలో నిలిచిపోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆయన రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు మనకు కల్గిందని అన్నారు. అలాగే జలదంకి ప్రాంతానికి సాగునీటి కష్టాలకు ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో తీర్చగలిగాలనని అన్నారు. అలాగే ఉదయగిరి నియోజక వర్గాన్ని ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అభినయ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దశరథ రాంరెడ్డి, జలదంకి కన్వీనర్ పి. మాలకొండారెడ్డి నియోజకవర్గం కన్వీనర్ లు కార్యకర్తలు, నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి తో ఆనం భేటీ





**నెల్లూరు , ( మేజర్ న్యూస్)**రాజ్యసభ సభ్యులు, టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో వెంకటగిరి ఎమ్మెల్యే, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం నెల్లూరులోని విపిఆర్ ఇంటికి చేరుకున్న ఆయన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై సమాలోచనలు చేశారు.

## జలాశయం వద్ద జలభద్రం.. !

**బురదతో అప్రాన్ ప్రాంతం**

**జారిపడుతున్న చోదకులు**



**అనంతసాగరం (మేజర్ న్యూస్)**సోమశిల అప్రాన్ ప్రాంతం వద్ద ప్రధాన రహదారి లీకేజీ నీటితో, దట్టంగా బురద పాచి పేరుకుని వాహన చోదకులకు తీవ్ర ఇక్కట్లు కు గురిచేస్తోంది. ఉత్తర కాలువకు నీటి విడుదల జరుగుతున్న సమయంలో రిటైనింగ్ వాల్ నుంచి సిపేజీ పుణ్యమా అని ప్రధాన రహదారిపై నీరు వచ్చి చేరుతోంది. ఆ నీరు బయటకు వెళ్లేందుకు తాపు లేకపోవడంతో నిల్వగా ఉంటుంది. తద్వారా సుమారు 100 మీటర్ల మేర రహదారి పాచిపట్టి ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జారిపడేలా ప్రమాదంగా మారింది. సోమశిల నుండి కలవాయికి వెళ్లే క్రమంలో పలువురు వాహన చోదకులు ఆ ప్రాంతంలో పడిన సందర్భాలు ఉన్నాయి. దీనితో గత్యంతరం లేక వాహనదారులు మాస్ కాంక్రీట్ పనులు చేపట్టిన డౌన్ స్ట్రీమ్ ప్రాంతం గుండా ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ ప్రాంతం ఇనుప కమ్ములతో ఉంటూ అక్కడ కూడా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు, ఆటోలు మినహా మరి ఏ ఇతర వాహనాలు వెళ్లే సాహసం చేయడం లేదు. ఇకనైనా అధికారులు ప్రధాన రహదారిపై ఉన్న నీటి నిల్వను పెన్నాలోకి మళ్లించే చర్యలు చేపట్టాలని సర్వత్ర కోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**సీతారామపురం మేజర్ న్యూస్** సీతారాంపురం పంచాయతీ పరిధిలోని నారాయణమ్మపేట పోలింగ్ కేంద్రాన్ని మండల ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్, ఈవోపీఆర్డి భార్గవి శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ బూతుల పరిసరాలు వసతులు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.